విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7_50	రు. 8_10
3 నెలలకు	22_50	24_30
6 నెలలకు	44_00	47_60
సంవత్సరమునకు	88_00	95_20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

పునః ప్రారంభము : జూన్ 14

విద్యానికేతన్ గుణదల విజయవాడ-5 PHONE:

నర్సరీనుండి మెట్రిక్ వరకు ఇంగ్లీషు మరియు తెలుగుమీడియంలో శిక్షణ మరియు 10 వ తరగతి ప్రయివేటు అభ్యర్థులకు నెప్టెంబరు.మార్చి పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును. అప్లికేషను 15వ తేదీనుండి ఇవ్వబడును. అడ్మిషన్లు జూన్ 1వ తేదీనుండి పకల పదుపాయములతో పోసలువనతి. రీజ్ సౌకర్యం. సీట్లు పరిమితం | కె. సూర్యనారాయణరావు, B.A., B.Ed., రిటైర్డు డిప్యూటీ కలెక్టరు. జిల్లాపరిషత్ కృష్ణా. (ప్రధానోపాధ్యాయులు)

సంపుటి 26 సంచిక 19 | విజయవాడ 14—5—76 శుక్రవారం | 6 పేజీలు 25 పైసలు

ఇదీలోకం

చీరలు చూడటానికైతే సినిమాకి వెళ్ళడం అనవసరం. వెళ్ళి బజార్లోని బట్టలకొట్లు చూడు.

సంక్షిప్తవార్తలు

ఫిన్లాండ్ ప్రభుత్వం రాజీనామా

హెల్సింకీ, మే 13

ఫిన్లాండ్‌లో ప్రధాని మార్టి మ్యెట్టినెన్ నాయకత్వాన ఉన్న మిశ్రమ మంత్రివర్గం రాజీనామాకు నిర్ణయించింది. అధ్యక్షుడు ఉర్హో కెక్కొనెన్‌కు ఈ రోజు రాజీనామా సమర్పిస్తానని ప్రధాని గత రాత్రి చెప్పాడు.

పాక్‌లో సైన్యం

అజమాయిషీ

న్యూఢిల్లీ : పాకిస్తాన్ ఉత్తర ప్రాంతాలలో సర్కారీపనులను సైన్యం స్వాధీనం చేసుకుంది. ఏ డిప్యూటీ అధికారిలో అనిపించిన దృష్ట్యా ఈ చర్య తీసుకున్నట్లు ప్రస్తుతం ఉత్తర ప్రాంతంలో పర్యటిస్తున్న ప్రధాని భుట్టో నిన్న గిల్‌గిట్‌లో చెప్పారు.

అమెరికా బడ్జెట్

వాషింగ్టన్ : 1977 ఆర్థిక సంవత్సరానికి 413.80 కోట్లకు పెంచిన బడ్జెట్‌ను అమెరికా నేడు ఆమోదించింది. పన్నులతో కోత పెట్టేందుకు పోర్డుకు అవకాశంలేకుండా పోయింది. ప్రభుత్వం మొదట ప్రతిపాదించిన 18.10 కోట్ల డాలర్లు బడ్జెట్ కూడా పోర్డు పెట్టిన పరిమితికి మించి వుంది.

ఫిజీ ప్రధానికి సందేశం

న్యూఢిల్లీ : ఫిజీ ప్రధాని రతూ సర్ కమిసెసేమారా జన్మదినోత్సవ సందర్భంగా ప్రధాని శ్రీమతి గాంధీ విన్న ఆయనకు అభినందన సందేశం పంపారు.

లీ తో మావో భేటి

హాంగ్‌కాంగ్ : చైనాలో పర్యటిస్తున్న సింగపూర్ ప్రధానమంత్రి లీకువాన్ యూతో ఛైర్మన్ మావో నిన్న చర్చలు జరిపారు. లీకువాన్ వెంట విదేశాంగ మంత్రి నిన్నతంబి రాజారత్నం, ఆర్థికమంత్రి హాన్ సుయిసేన్ ఉన్నారు.

లీ, రాజారత్నంలతో మావో స్నేహపూర్వక సంభాషణలు జరిపారు. చర్చలలో చైనా ప్రధాని హువాకో ఫెంగ్, విదేశాంగ మంత్రి చియాన్ కువాన్‌హువాలు పాల్గొన్నారని చైనాలోని వార్తాసంస్థ తెలిపింది.

ఫ్రాన్స్ - ఇరాన్ చర్చలు

పారిస్ : రెండు దేశాల పారిశ్రామికసంబంధాలపట్ల ఫ్రాన్స్ ఆశాభావంతోనున్నదని వాతావరణంలో ఇరాన్ ఆర్థిక మంత్రి హుషాంగ్ అన్సారీ నిన్న యిక్కడి ప్రెంచి ఆర్థిక మంత్రి జీన్‌పియారీ పోరీ ఓడిను కలుసుకున్నారు.

రాష్ట్రపతికి పలువురు అభినందనలు

న్యూఢిల్లీ, మే 13

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ 71 వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రధాని శ్రీమతి గాంధి, ఉప రాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి, క్యాబినెట్ మంత్రులు, త్రివిధ సైనికదళాల అధినేతలు నేడు అభినందనలు తెలియచేశారు.

రాష్ట్రపతి జన్మదినోత్సవాన్ని జాతీయ సంక్షేమ దినంగా పాటించేందుకు ఏర్పడిన జాతీయతమిళిత రవుసకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. కె. రావు, హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్రపతివిపుష్పమాలాలంకృతులను చేసి సన్మానించారు. అశోక చక్రంగల చిహ్నాన్ని, ప్రధాని, రాష్ట్రపతిలిద్దరి చిత్రపటాలను వారు రాష్ట్రపతికి సమర్పించారు.

నేడుదయం రాష్ట్రపతి అంగరక్షకుల వందనాన్ని శ్రీ అహ్మద్ స్వీకరించారు. రాష్ట్రపతిని అభినందించేందుకుగాను తొలుత ఉపరాష్ట్రపతి శ్రీ జెట్టి వచ్చారు. తదుపరి శ్రీమతి గాంధి వచ్చారు.

విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ జె. ఎస్. మెహతా నాయకత్వాన ఇస్లామాబాద్ (పాకిస్తాన్)లో ప్రత్యామ్నాయం లేదు చర్చల్లో పాల్గొనడానికి వెళ్ళిన భారత ప్రతినిధివర్గం

భారత్ - పాక్ చర్చలు కొనసాగింపు

ఇస్లామాబాద్, మే 13

విచ్ఛిన్నమైన సంబంధాలపునరుద్ధరణపై భారత పాక్ చర్చలు నేడొక కొలిక్కి రావచ్చు.

విమాన సంబంధాలు, రోడ్ కమ్యూనికేషన్లు వాణిజ్యం, షిప్పింగ్ రంగాలపై ఏర్పరచిన మూడు కమిటీల నివేదికలు సమర్పించబడ్డాయి. రెండవరోజు చర్చల సరళికి ఒరవడి పెడుతూ పాక్ విదేశాంగ కార్యదర్శి అగా షాహి గతరాత్రి ప్రసంగించారు. నిర్ణయాలు ఏమి జరిగినాసరే వచ్చే "ప్రయోజనాల పరస్పర స్వరూపం" గురించి ఆయన ప్రస్తావించాడు.

భారత ప్రతినిధివర్గం గౌరవార్థం విందు జరిగింది. పరస్పర ప్రయోజనాలను ప్రతిబింబించే ఒప్పందం, విస్తృత ఒప్పందం అక్షరాల సాధనకు పునాది వేయగలవన్నాడు.

స్నేహ సహజీవనానికి ప్రత్యామ్నాయం లేదు

రెండు దేశాల సంబంధాలు ఎన్నో సమస్యలు తలెత్తినప్పటికీ 'స్నేహ సహజీవనానికి' మరో ప్రత్యామ్నాయం లేదనే నిర్ధారణకు రెండు దేశాలు వచ్చాయి. చేదు అనుభవాలద్వారా ఇరువురూ ఈ గుణపాఠం నేర్చుకున్నారని చెప్పారు.

భారత్‌కున్న గొప్పస్థానం గురించి పాకిస్తాన్‌కు తెలుసు అయితే మన ప్రయోజనాలు పరస్పరమైనవని ఉపఖండ దేశాలకు హామీ ఇచ్చే విధానంలో భారత్ ఎంతో లాభం పొందగలదని పాక్ భావిస్తున్నట్లు ఆయన చెప్పాడు.

"మేం సరైన దిశలో పయనిస్తున్నామని మా విశ్వాసం" అన్నాడు. అంతకుమించి వివరించలేదు.

ఆయన ప్రసంగానికి భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ జె.ఎస్. మెహతా సమాధానమిస్తూ ప్రస్తుత చర్చలు ఆయా పరస్పర మనం అన్ని రంగాల్లో పురోగమించి రెండు దేశాల సాధారణ సంబంధాలకు పునాది వేయాలని శ్రీమతి గాంధీ కాంక్షిస్తున్నారని అన్నారు.

ఈసారి 'డ్రా' కాదు

"మనం కిక్కెట్ ఆడుతున్నాం. కాని ఈసారి డ్రాకోసం ఆడడం లేదు. ఇద్దరమూ గెలవబోతున్నాం" అని పాక్ విదేశాంగ కార్యదర్శికి మెహతా చెప్పాడు.

రెండు దేశాల మధ్య శాంతి సంబంధాలన్నిటి గురించి ప్రస్తావిస్తూ దౌత్య సంబంధాలను ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నాడు. మధ్యవర్తిగా ఉన్న స్విస్ రాయబారివంతరిగా ఆయన సేవలకు భారత్ కృతజ్ఞతలు తెలిపారు. అయితే త్వరలోనే మీ సేవల అవసరం లేకుండా చేసుకుంటామని ఆశిస్తాం అని చమత్కరించాడు.

1971 లో దౌత్య సంబంధాలు రద్దు అయినప్పటినుండీ భారత పాక్‌లలో రెండు దేశాలవారి వ్యవహారాలు స్విస్ రాయబారి ద్వారా జరుగుతున్నాయి.

మైలారం రాగి గనులకు ప్రాథమిక సౌకర్యాల కల్పన

రాష్ట్ర ప్రభుత్వ అంగీకారం

హైదరాబాద్, మే 13

మైలారం రాగి గనులకు ప్రాథమిక సౌకర్యాలను కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని రాష్ట్ర ఎక్సయిజ్ శాఖ మంత్రి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యరెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఈ గనుల కవరవైన సౌకర్యాల గురించి ముఖ్యమంత్రితో నేడు చర్చించడం జరిగింది. రాగి గనులవద్దకు రు. 15 లక్షల నుండి రు. 20 లక్షల వ్యయంతో రోడ్డును నిర్మించడం ఈ చర్యలలో ఒక భాగం. గనుల ప్రాంతంలో రు. 7 లక్షలవ్యయంతో విద్యుత్‌ను సరఫరా చేసేందుకు రు. 2 లక్షల వ్యయంతో అస్పత్రి నిర్మించేందుకు రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ అంగీకరించింది అని ఆయనచెప్పాడు.

ఉద్యోగులకు క్వార్టర్స్‌ను, ఒక ఆశ్రమ పాఠశాలను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

ముఖ్యమంత్రితో నేడు జరిపిన చర్చలలో శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యరెడ్డితోపాటు, కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ జి. వి. చౌదరి, ఖమ్మంజిల్లా కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

గుజరాత్‌లో తగిన సమయంలో కాంగ్రెస్‌చే ప్రభుత్వం ఏర్పాటు

హితేంద్ర దేశాయ్ పునరుద్ఘాటన

అహమ్మదాబాద్, మే 13

రాష్ట్ర శాసనసభలో మెజారిటీ పొందిన కాంగ్రెసుపార్టీ తగిన సమయంలో ప్రభుత్వాన్ని ఏర్పరచగలదని గుజరాత్ పదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ హితేంద్రదేశాయ్ నేడు పునరుద్ఘాటించారు.

సిండికేటుకు చెందిన శాసనసభ్యులు కాంగ్రెసులో చేరకుండా చూచేందుకు శాసనసభ రద్దుచేయబడుతుందన్న వదంతులను కొన్ని ప్రతిపక్ష పార్టీలు ప్రచారం చేస్తున్నాయి. ఉభయ కాంగ్రెసుల ఐక్యతపై విశ్వాసం గల పలువురు సిండికేట్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారు అని ఆయన తెలిపారు.

సిండికేట్ ప్రత్యేకపార్టీగా కొనసాగుతుందంటూనే ఒకే ప్రతిపక్షపార్టీ ఏర్పాటు ప్రతిపాదనపై కార్యకర్తలను సిండికేట్ నాయకత్వం తప్పుదారి పట్టిస్తున్నదని ఆయనన్నారు.

రాష్ట్రపతికి పాక్షర్ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, మే 13

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ 71 వ జన్మదినోత్సవం సందర్భంగా సోవియట్ యూనియన్ అధ్యక్షులు నికొలాయ్ పొడ్గార్నీ తన శుభాకాంక్షలు పంపారు.

ఆయన తన మెసేజ్‌లో ఇంకా రెండు దేశాల ప్రజల ప్రయోజనాలకు భారత, సోవియట్ యూనియన్‌ల మధ్య స్నేహ సంబంధాలు పెంపొంద గలవని ఆయన తెలిపారు.

ఈ ష్ణోగ్రత

విజయవాడ, మే 13

విజయవాడలో నేడు రికార్డు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 101 ఫారన్‌హీట్ డిగ్రీలు.

ఇజ్రాయిల్ అత్యాచారాలు

భద్రతా సంఘంలో ఖండన

ఐ.రా.స, మే 13

ఆక్రమిత అరబ్ భూభాగాల ప్రజల జాతి స్వాధీనాన్ని మార్చేందుకు ఐ.రా.స. తీర్మానాలను ఉల్లంఘించిన ఇజ్రాయిల్ కొత్త పెటిషన్లను ఏర్పరుస్తుందని భద్రత సంఘంలో అరబ్ దేశాలు విమర్శించాయి.

ఆక్రమణ కింద ఉన్న ప్రాంతాలలో హింసాత్మక పెరరిస్టు దాడిని ఇజ్రాయిల్ ప్రారంభించిందని గత మంగళవారం తీర్మానాన్ని ఉద్దేశించిన ఇజ్రాయిల్ కొత్త పెటిషన్లను ఏర్పరుస్తుందని భద్రత సంఘంలో అరబ్ దేశాలు విమర్శించాయి.

ఆక్రమణ కింద ఉన్న ప్రాంతాలలో సాధారణ పరిస్థితి నెలకొనడానికి అవసరమైన సూచనలను కమిటీ అందచేస్తుంది.

(అంకు వినియోగదారుమూలుగానమల ముమ్మరంలో ఉంటున్నందువల్ల ఎస్.టి.డి కాల్స్‌లో ఎక్కువ కాలం విడుపయోగిస్తే పోతున్నట్లు పరిశీలనలో వెల్లడైంది.

అంతరాళమయే అద్భుతద్రవం

న్యూఢిల్లీ, మే 13

అపేక్షితమైన అర్థంకుదరని అధిగమించి అంతర్జాతీయంకాగల చిత్రమైన ద్రవాన్ని శాస్త్రజ్ఞులు కనిపెట్టారు.

క్లీవ్‌లాండ్ అమెరికాలోని కేసవెస్ట్రన్ రిజర్వ్ యూనివర్శిటీలో డాక్టర్ జె.పి. మహాగ్ దీన్ని కనుగొన్నాడు.

ఎలక్ట్రానిక్స్ ప్రయోగం సందర్భంగా నీళ్ళలో కలిసిన పొటాషియం క్లోరైడ్ ఉన్న నీళ్ళలో ఎలక్ట్రాన్ ముంచి ఉంది. కొద్దిరోజుల్లో నీళ్ళ ఎలక్ట్రాన్ అంతటా దివరికి నీళ్ళ అంచుల వెంటకూడా సన్నని పొర అవరించింది. నీళ్ళ మొత్తం ఖాళీ అయింది.

బ్రిటిష్ సైన్స్ పత్రిక నేచర్‌లో ఈ విషయం రాశారు శాస్త్రజ్ఞులు ఆ ఎలక్ట్రాన్ స్థానే పెస్టుబ్యూటీ పెట్టారు అదే ద్రావణంతో బ్యూటీను పంపించి ఒక తీగ లోపల వేలాడ దీశారు. మళ్ళీ నీళ్ళ నుండీ, పెస్టుబ్యూటీ నుండీ ద్రవం వెళ్ళిపోయింది.

గాలీ, నీరు కూడా దొరకడలేని అడ్డపు గొట్టం నుండి కూడా తప్పించుకోగలదీ ద్రావణం గురించి చెప్పలేక పోతున్నామని శాస్త్రజ్ఞులంటున్నారు.

మాస్కోలో గుజ్రాల్

మాస్కో, మే 13

నిన్న యిక్కడికి భారత రాయబారి కార్యాలయం స్వీకరించేందుకు వచ్చిన శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు అధికారిక ప్రాయంగా సోవియట్ విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యాలయాన్ని సందర్శించారు.

కార్యాలయాధికారి దిమిత్రిచికి ఫెలోవ్‌ను కలుసుకుని నియామక పత్రాల సమర్పణ కార్యక్రమం గురించి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ పర్యటనకు సంబంధించి ప్రాథమిక ఏర్పాట్లు గురించి చర్చించారు.

నూనె అన్వేషణ కార్యక్రమాలపై త్వరలో సమగ్ర సమీక్ష

న్యూఢిల్లీ, మే 13

ఈ వారాంతంలో పెట్రోలియం మంత్రి శ్రీ కె. డి. మాలవీయా పిలుపునిచ్చే డ్రేహ్ దూనిలో జరుగనున్న ఉన్నతస్థాయి సమావేశంలో నూనె సహజవాయువు రంగాలకు సంబంధించిన సమగ్ర సమీక్షను చేపడతారు.

ఈ సమావేశం ప్రత్యేకంగా గత రెండు సంవత్సరాల అనుభవాన్ని దృష్టిలోకి తీసుకుని సముద్ర తీరంలోను, సముద్ర గర్భంలోను ఓ.యన్.జి.సి. అన్వేషణ కార్యక్రమానికి సంబంధించి చాలా లోతుగా అధ్యయనం చేస్తుంది.

ఈ సమీక్ష ప్రాతిపదికపై నూనె అన్వేషణ కార్యక్రమాలకు 5 వ ప్రణాళికలో యిచ్చిన ప్రాధాన్యతలను కూడా సమావేశం పునర్నిర్ణయించగలదని భావించబడుతోంది.

దేశంలో 90 శాతానికిపైగా నూనె అన్వేషణ కార్యక్రమాలను చేపట్టి ఓ.యన్.జి.సి నిర్వహించిన అన్వేషణ కార్యక్రమాలను అంతనా వేసేందుకు సమయ మానన్నమైందని శ్రీ మాలవీయ అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

గత రెండు సంవత్సరాలలో ఓ.యన్.జి.సి. అత్యధికంగా కలిగించే విజయాలను, ప్రత్యేకించి సముద్ర గర్భ ప్రదేశాల్లో విజయాలను పాడి చేసింది. కాగా, వైఫల్యాలను కూడా పొందింది. ఈ అనుభవాల దృష్ట్యా ఓ.యన్.జి.సి. నూనె అన్వేషణ కార్యక్రమాన్ని పునర్నిర్ణయించాల్సిన అవసరముందని అయన భావిస్తున్నాడు.

సముద్ర గర్భ ప్రదేశాలకు ఎంత ప్రాధాన్యత వుందో సముద్ర తీర అన్వేషణ కార్యక్రమాలకు కూడా అంతే ప్రాధాన్యత వుందని ఆయన దృఢంగా విశ్వసిస్తున్నట్లు తెలుస్తుంది.

ఓ.యన్.జి.సి ఆదేశానుసారం 1975-76 లో 16 భూగర్భ పరిశోధన రంగం బృందాలు, 5 గురుత్వాకర్షణ, అయస్కాంత పరిశోధక బృందాలు 27 భూ ప్రకంపనలకు చెందిన బృందాలు భూగర్భ, భూ భౌతిక పరిశోధన సర్వేలను నిర్వహించాయి.

ఓ.యన్.జి.సి సముద్ర గర్భంలో నిర్వహించిన కార్యక్రమాల ఫలితాలు సముద్ర తీరంలోకన్నా ఎక్కువ ఆశ్చర్యం గొలిపే విధంగా వున్నాయి.

సర్వింగ్ విద్యా విధానం పునర్వ్యవస్థీకరణ

హుబ్లీ, మే 15

సర్వింగ్ వృత్తి స్థాయిని అభివృద్ధి పరచేందుకు కర్నాటకలో సర్వింగ్ విద్యా విధానాన్ని సమగ్రంగా పునర్వ్యవస్థీకరించారు.

ఆరోగ్య, కుటుంబనియంత్రణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ గోపీనాథ్ పై విషయం తెలిపాడు.

కొత్త పద్ధతి మేరకు ప్రతి సర్వింగ్ స్కూలులో ఒక ప్రిన్సిపాల్ ఆయనకు కింద ఎనుగురుదాకా అర్హత గల ట్యూటర్లు ఉంటారు. వీరిపై వారానికు, 27 క్షణాలు వ్యయం చేస్తారు

హుబ్లీలో సర్వింగ్ కాలేజి ఏర్పాటు ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని అయన తెలిపాడు.

తమిళనాడులో కౌలుదార్లకు యాజమాన్యహక్కులు

గవర్నర్ వివరణ

మద్రాసు, మే 13

రాష్ట్ర భూ పరిమితి చట్టాన్ని సాగు చేస్తున్న కౌలుదారులకు యాజమాన్య హక్కు కల్పించటాన్ని నిన్న సమావేశమైన అమికనాడు ప్రభుత్వ కాబినెట్ కమిటీ పరిశీలించింది.

సమావేశంలో ఎటువంటి నిర్ణయాలను తీసుకోలేదని రాష్ట్ర గవర్నర్ శ్రీ కె కె షా నేడిక్కడ ఎత్రికా గోష్ఠిలో చెప్పారు. ఒక నిర్ణయం తీసుకొనే ముందు ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించగలదని చెప్పారు.

కేంద్ర మార్గదర్శక సూత్రాలను పాటించటం జరుగుతుందని రాష్ట్రప్రభుత్వం హామీ యిచ్చింది. ఇందుకు సంబంధించిన కారణాలను గతం నుండి పర్యవేక్షించే విషయం కూడా పరిశీలించబడుతుంది అని అయన చెప్పారు

తిరుచిరాపల్లి కోయంబత్తూరిలలో యూనివర్శిటీల ఏర్పాటు, మద్రాసులో సాంకేతిక పశువిద్యాలయం ఏర్పాటు సమస్యలుకూడా సమావేశం పరిశీలించింది, వీటిపై ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకోగలదని అయన చెప్పారు.

కళాశాల అడ్మిషన్‌లలో డొనేషన్‌లను తీసుకోవటాన్ని ఏ విధంగా రద్దు చేయాలనే అంశంపై రాష్ట్రంలోని యూనివర్శిటీలపైన వైస్‌చాన్సలర్లతో చర్చలు జరుపగలనని అయనన్నాడు.

ధరల సమస్య

బహిరంగ మార్కెట్‌లో ఏదైనా వినియోగ వస్తువు ధర పెరుగుటకు ప్రయత్నిస్తే ఆ వస్తువులు సహకార సంఘాల ద్వారా సంపత్తి చేసే దారులలో చేర్చబడు జరుగుతుందని అయన అన్నారు.

నెబ్రాస్కాలో ఫోర్డుకు చుక్కెదురు

రిపబ్లికన్ అభ్యర్థిత్వానికి సన్నగిల్లుతున్న అవకాశాలు

వాషింగ్టన్, మే 13

కీలకమైన నెబ్రాస్కా రిపబ్లికన్ ప్రైమరీ ఎన్నికలో అధ్యక్షుడు ఫోర్డు ఓడిపోవటంతో ఆయనకు రిపబ్లికన్ అభ్యర్థిత్వం వచ్చే అవకాశాలు సన్నగిల్లాయని పరిశీలకుల భావన.

రోనాల్డ్ రీగన్ పై అయన పెన్సిల్వేనియాలో గెలిచినప్పటికి నెబ్రాస్కా రిపబ్లికన్ కేంద్రం, అక్కడ డెమొక్రాట్లు, రిపబ్లికన్‌లు చేర్చేడుగా ఓటు చేస్తారు. ఇటీవలి మాజీయాలకు ముందుగా అభిప్రాయ సేకరణలో ఫోర్డుకు అధికత ఉన్నట్లు కూడా తెలింది.

కాని మంగళవారం ఎన్నికల్లో ఫోర్డుకు 46 శాతం రాగా రీగన్‌కు 54 శాతం ఓట్లు వచ్చాయి. వచ్చే సారి మే 28 న పోలు జన్మస్థానం మిచిగన్‌లో నే మరో పరీక్ష ఎదురుకానుంది. అక్కడి కూడా ఓడిపోతే అంతా నాశనమే నంటున్నారు. అయన మిచిగన్‌లోనూ ఆ తర్వాత రీగన్ సొంతరాష్ట్రం కాలిఫోర్నియాలోనూ గెలవకపోతే గనుక వచ్చిన నష్టాలు పూడ్చుకోవచ్చు.

ఫోర్డు పరిస్థితి దారుణంగావుంది. రీగన్‌కు 426 అప్పటివరకు ఓట్లుంటే ఫోర్డుకు 336 మాత్రం కనిపిస్తున్నాయి.

బొంబాయిలో ఇరాన్ ప్రధానికి స్వాగతం

బొంబాయి, మే 13

బొంబాయిలో రెండు రోజుల పర్యటనకై అగ్రానుండి నేడిక్కడికి వచ్చిన ఇరాన్ ప్రధాని అమీర్ అబ్బాస్ హోవేదాకు పనస్వాగతం లభించింది.

అయన బాబా అణుపరిశోధన కేంద్రాన్ని సందర్శిస్తారు. ముఖ్య రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖాన్, ముఖ్యమంత్రి శ్రీ రహమాన్, దౌత్య ఎన్నికల నిర్వహణ మంత్రి శ్రీ రవికి జకారియా అయనకు స్వాగతం పలికారు.

పిన్నిష్ వాస్తుశిల్పి అల్టో మృతి

హెల్సింకీ మే 12

అధునిక వాస్తు శిల్పానికి ప్రతీకలుగా నిలవబడే భవనాలు నిర్మించిన ఫిన్లాండ్ వాస్తు శిల్పి అల్వార్ అల్టో గత రాత్రిఇక్కడి ఆస్పత్రిలో మరణించారు. అయన వయస్సు 78 సంవత్సరాలు.

బంగారు, వెండి నగల హామీపై అప్పు మంజూరుకు అనుమతి

కేంద్ర సహకార బ్యాంకులకు రిజర్వ్ బ్యాంకు ఆదేశం

న్యూఢిల్లీ, మే 13

బంగారం, వెండి నగలపై వ్యక్తులకు కొన్ని నమితులో రుణాలను యివ్వడానికి గాను రిజర్వ్‌బ్యాంకు దేశమంతటాగల కేంద్ర సహకార బ్యాంకులకు అనుమతి నిచ్చింది.

గ్రామీణ రుణాలపై మారిటోరియం పున్న దృష్ట్యా అలహీన వర్గాలకు, వివిధ మయ రుణాలను మంజూరు చేసే సౌకర్యం కల్గించడానికి వీలుగా ప్రస్తుత విధానసరళిలో ఈ సడలింపు యివ్వడం జరిగింది.

బంగారం, వెండి రుణాలను సహకార బ్యాంకులే కాకుండా వాణిజ్య బ్యాంకులు కూడా మంజూరు చేయాలని వివిధమయ రుణాలపై ఎన్నాబుల చేసిన శివరామన్ కమిటీ ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో సిఫార్సు చేసింది.

గ్రామీణ పేదలకు వివిధమయ రుణాలను కల్పించడంలో రిజర్వ్‌బ్యాంకు కేంద్ర సహకార బ్యాంకులకు యిచ్చిన అనుమతి పౌకర్యాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ఆ కమిటీ సూచించింది.

అవసరమున్న వ్యక్తులకు బంగారు, వెండి వస్తువులపై వాణిజ్య బ్యాంకులు కూడా రుణాలను యివ్వడం ముమ్మరం చేయాలని తెలిసింది.

గ్రామీణ పేదలకు ఈ రుణాలను యివ్వడానికి ప్రస్తుత సంవత్సరంలో రు. 170 కోట్ల పౌకర్యాన్ని కల్పించాల్సి వుందని కమిటీ పేర్కొంది.

వివిధమయ రుణాల వ్యాపారాన్ని చేపట్టడానికి ప్రాథమిక వ్యవసాయ రుణ సంస్థలను పునర్ వ్యవస్థీకరించాల్సిన అవసరం ఎంతైనా వుందని అది పేర్కొన్నది.

ఎంటలు బాగా పండినందువల్ల ఈ సంవత్సరం గ్రామీణ ప్రాంతాలలో సమకూరి గణనీయమైన మిగుళ్ళను నివారించేందుకు వీలుగా ఉద్భవించిన సహకార సంఘాలు డిపాజిట్లను సమీకరించాల్సిన అవసరముందని కమిటీ సూచించింది.

ఈ సందర్భంగా కేరళలో సహకార ఉద్యమంద్వారా చేపట్టిన డిపాజిట్ సమీకరణ కార్యక్రమాన్ని కమిటీ ప్రశంసించింది.

మే 19న మేడ్‌సుబిన భారత్ రాక

న్యూఢిల్లీ, మే 13

భారతదేశంలో అధికారిక పర్యటనకై దక్షిణకొరియా అధ్యక్షుడు పార్క్ చుంగ్ హీ విదేశాంగమంత్రి శ్రీమతి ఎస్. కొరియన్ మేడమ్ బిన్ మే 19 న ఇక్కడికి రానున్నారు.

అసియా పసిఫిక్ దేశాలు, కొలంబోలో జరుగనున్న అలీనదేశాల శిఖరాగ్ర సభ వాతావరణంపై భారత నాయకులతో ఆమె చర్చిస్తారు.

విదేశాంగమంత్రి శ్రీ చావన్ విదేశ నాయకులతో ఆమె సంప్రదింపులు సాగిస్తారు. స్నేహ సంబంధాలగల ఉభయదేశాల విదేశాంగమంత్రి రాకకోసం ఢిల్లీ అధికారులు ఎదురుచూస్తున్నారు. 1970లో మేడమ్ బిన్ మనదేశం వచ్చారు.

ఎస్.టి.డి. సర్వీసు అభివృద్ధికినిపుణుల కమిటి

న్యూఢిల్లీ, మే 13

ఎస్.టి.డి సర్వీసును అభివృద్ధి పరచడానికి తంతి తపాలాశాఖ నిపుణుల కమిటీని నియమించింది

ఎస్.టి.డి. పద్ధతిలోని సాంకేతికలోపాలను పరిహరించడానికి అవసరమైన సూచనలను కమిటీ అందచేస్తుంది.

సిద్దిక్ పాషా పిటిషన్ వుపసంహరణ

మద్రాసు, మే 13

యుతమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి. అయన మంత్రివర్గం హవరులో కొందరిపైన వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు కరోనా కమిషన్‌ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ డి.యం.కె మంత్రివర్గంలో పి.డబ్ల్యు.డి మంత్రిగా పనిచేసిన శ్రీ సిద్దిక్ పాషా దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు

పిటిషన్ తరపు న్యాయవాది పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు తెలిసినందున పిటిషన్‌ను కొట్టివేసినట్లు న్యాయమూర్తి యస్. నటరాజన్ తెలిపారు.

నవరసాలు చోటుచేసుకున్న చిత్రమని నాలిమణులంతా ఏకగ్రీవంగా ప్రశంసిస్తున్న రంగుల సమ్మేళనం



యం.యస్.రెడ్డి సమర్పించు సుందరం మూవీస్

రాజకోటలో

ఉద్భవకలర్

రచన:మల్లెమాల * నిర్మాత:మోహన్‌రెడ్డి * దర్శకత్వం:పి.యస్.ఆర్.దాస్

VIJAYA

విశాలాంధ్ర

1976 మే 14 శుక్రవారం

ప్రాథమిక విద్యారంగం

జాతీయ సగటు ప్రమాణాలతో చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత వెనుకబడివుంది. దేశాసికంటటికీ అక్షరాస్యుల సంఖ్య 35 శాతంకాగా మన రాష్ట్రంలో అది 27 శాతమేనని 1971 జనాభా లెక్కల వివరాలనుబట్టి తెలుస్తోంది. స్వాతంత్ర్యానంతరం వివిధ ప్రణాళికల్లో విద్యా రంగంపై కొంత కేంద్రీకరణ జరిగినా అది మన అవసరాలకు తగినంతగా లేదన్నది నిర్వివాదాంశం.

6-11 సంవత్సరాల వయస్కులైన బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య గరవాలన్నది రాజ్యాంగ ఆదేశ సూత్రాల్లో ఉల్లేఖింపబడినప్పటికీ వసర్ల కొరతవల్లనేమి, యితర వసతుల లేమివల్లనేమి అనేక రాష్ట్రాల్లో అది అమలు జరగలేదు. నాన్-ఫార్మల్ విద్యపై యిటీవల విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రాథమిక విద్యపై యింతవరకు కన్నా అధికంగా శ్రద్ధ చూపించనున్నట్లు తెలియచేశారు.

మన రాష్ట్రంలో ఏ రకమైన ప్రాథమిక పాఠశాలలు లేని గ్రామాలు యింకా ఆరువేలవరకున్నాయంటే పరిస్థితి అర్థమవుతుంది. నాలుగు ప్రణాళికల అమలు తర్వాత దాదాపు ఐదింటి ఒక వంతు గ్రామాల్లో ప్రాథమిక విద్యా బోధనకు ఏర్పాట్లే లేనప్పుడు రాజ్యాంగంలో పొందుపరచబడిన లక్ష్యాలు అనుకొన్నట్లు సాధించడం అసంభవం.

ప్రాథమిక విద్యారంగంపై యిటీవల ప్రభుత్వ వర్గాల్లో వ్యక్తమవుతోన్న ప్రాధాన్యత దృష్ట్యా వివిధ రకాల నూతన ప్రయోగాలు అమలు జరుగుతున్నాయి అందులో నాన్ ఫార్మల్ విద్యకు సంబంధించినదొకటి. ఆర్థిక కారణాలవల్ల నిర్ణీత సమయాలలో నిత్యం పాఠశాలలకు హాజరుకాలేని హరిజన, గిరిజన వర్గాల బాల బాలికలకై ప్రత్యేకించి ఉద్దేశింపబడిన విధానమిది.

కృష్ణా, ఖమ్మం జిల్లాలలోని వెనుకబడిన, ఏజెన్సీ ప్రాంతాలలో ప్రాయోగికంగా 150 కేంద్రాలలో ఈ పథకం ప్రవేశపెట్టబడింది. దీని ఫలితాలను సమీక్షించి ఈ పథకాన్ని విస్తరించాలని విజయవాడ సదస్సు సూచించింది. ఉన్నత విద్యారంగంలో చేపట్టే కార్యక్రమాలకుతోడు బడుగు వర్గాలకు, ప్రాంతాలకు చెందిన బాల బాలికలకు కనీస ప్రాథమిక స్థాయి విద్యాబోధనకు ఏర్పాట్లు చేయడం అవసరం.

ఉన్నవాటికితోడు కొత్త కళాశాలల స్థాపనకై కొన్ని ప్రాంతాలు పోటీపడుతుంటే మరికొన్ని ప్రాంతాల్లో ప్రాథమిక విద్యకే అవకాశాలులేని పరిస్థితులు కొనసాగడం సమర్థనీయం కాదు. వసర్ల పరిస్థితులు యిబ్బందికరంగా వున్నాయనో, మరే కారణంగానైనా ఈ విషయంలో తగు ఏర్పాట్లను రూపొందించవలసిన కర్తవ్యంలో జాప్యం జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది.

'అమృతఫలాలు' గ్రంథావిష్కరణ

గోకవల్లి, మే 12

కృష్ణం తాలూకా నేలకొండపల్లిలో శ్రీ పోడిల సత్యనారాయణ రాసిన "అమృతఫలాలు" గ్రంథావిష్కరణ సభ జరిగింది.

శ్రీ పెండ్యాల సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. జాగర్లమూడి సాంబశివరావు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ రామమోహనరావు గ్రంథాన్ని ఆవిష్కరించారు.

శ్రీ రామిళ్ళ వెంకటరామారావు, శ్రీ పాలడుగు వెంకటేశ్వరరావు, శ్రీ పుల్లా పట్లా వెంకటేశ్వర్లు శ్రీ కొరిపర్తి మధుసూదనరావు శ్రీ వి. వి. రామారావు శ్రీ సువర్చల మాట్లాడుతూ శ్రీ కంకటాటి జగన్మోహనరావు శ్రీ రామకృష్ణను నూతన పద్యాలలో పలకరించారు.

అశ్వారావుపేటలో టింబర్ వర్కర్స్ యూనియన్ నిర్మాణం

అశ్వారావుపేట, మే 12

ఖమ్మం జిల్లా, సత్తుపల్లి తాలూకా అశ్వారావుపేటలో గతనెల 22 వ తేదీన 14 ముఠాలకు చెందిన 200 మంది టింబర్ వర్కర్స్, హామాలీలు శ్రీ పద్యాల మియాజాన్ అధ్యక్షతన సమావేశమై టింబర్ వర్కర్స్ యూనియన్‌ను నిర్మాణం చేసుకున్నారు.

సమావేశానికి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, శ్రీ రేళ్ళ చెన్నారెడ్డి హాజరై మాట్లాడారు. అంతర్జాతీయ పరిస్థితులు పాడుకుల సాధనకై సంఘటిత శక్తితో కార్మికవర్గం జరపాల్సిన పోరాటాలు గురించి వివరించారు.

అనంతరం శ్రీ రేళ్ళ చెన్నారెడి అధ్యక్షులుగా, శ్రీ రాజు, శ్రీ రంజాన్ ఉపాధ్యక్షులుగా శ్రీ పద్యాల మియాజాన్ ప్రధాన కార్యదర్శిగా, శ్రీ టి పుల్లారావు కోశాధికారిగా, శ్రీ టి. ముఠా మెస్త్రీలుగా కార్యవర్గ సభ్యులుగా మొత్తం 17 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

భద్రాచలం మోటార్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి

భద్రాచలం, మే 12

భద్రాచలం ప్రయివేటు బస్సులలో పని చేస్తున్న మోటారు వర్కర్లందరినీ ఆర్. టి. సి. డిపార్టుమెంటులోకి తీసుకోవాలని డిమాండ్‌తో భద్రాచలం మోటారు వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు పై. శ్రీనివాసరావు, వి. రామకృష్ణరావులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మోటగూడెం, వెంకటాపురం, కూనవరం బస్ రూట్లను ఎ. పి. యస్. ఆర్. టి. సి. వారు జాతీయం చేయటం పట్లవారు అభినందనలు తెలుపుతూ, గత 20 సంవత్సరాలుగా ప్రయివేటు బస్సులలో పనిచేసే డ్రైవర్లు, క్లీనర్లు, కండక్టర్లను ఆర్. టి. సి. కార్పొరేషన్‌లోకి తీసుకోవాల్సిందిగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

రైస్, ఆయిల్ మిల్ ఫ్లోర్ మిల్లు కార్మిక యూనియన్ మహాసభ

విశాఖపట్నం, మే 12

విశాఖపట్నం టౌన్‌హాల్‌లో యూనిట్ 1 వ తేదీ స్థానిక రైస్, ఆయిల్, పవర్, ఫ్లోర్ మిల్ వర్కర్స్ యూనియన్ రెండవ మహాసభ ఉత్సాహపూరితంగా జరిగింది.

ఏ. పి. టి. యు. సి కోశాధికారి శ్రీ ఎ. రాములు జాతీయ పరిస్థితులు, మేడే గ్రామ్యమగురించి వివరించారు. శ్రీ జి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ పద్యాల హుస్సేన్ వార్షిక నివేదికను ప్రవేశపెట్టగా జనరల్ సెక్రటరీ అమోదించింది.

శ్రీ జి. వెంకటరెడ్డి అధ్యక్షులుగా, శ్రీ పద్యాల హుస్సేన్ కార్యదర్శిగా, శ్రీ నర్సింహులు సహాయకార్యదర్శిగా, మహ్మద్ పాషా కోశాధికారిగా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

ఇద్దరు ప్రకారం కార్మికులకు న్యాయంగా యివ్వవలసిన దుస్థితిని ప్రకటించాలని అధ్యాయం, కనీస వేతన చట్టాన్ని లక్ష్యం అమలు జరపాలని, ప్రావిడెంటు ఫండు పట్టాన్ని అమలు జరపాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

కడప, విశాఖ, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో పాదయాత్రా ఉద్యమం

(విశాలాంధ్ర విలేకరి)

ప్రొద్దుటూరు, మే 13

కడపజిల్లా ప్రొద్దుటూరు తాలూకాలో ఈనెల 5 నుండి 8 వరకు 4 రోజులపాటు పాదయాత్ర చేసిన దళం 50 మైళ్ళు ప్రయాణంచేసి, 35 గ్రామాల్లో పర్యటించింది.

ప్రొద్దుటూరు నుండి బయల్దేరిన యీ దళం లింగాపురం మీదుగా తోళ్ళమాదుపురం వెళ్ళింది. ఆ గ్రామంలో 70 ఎకరాల బంజరు స్థానిక బూస్వాముల ఆక్రమణలో వుందని, అక్కడి హరిజనులు తెలిపారు.

అక్కడి నుండి దళం శీతంపల్లె, ఆయ్యవాడుపల్లె తిమ్మాయపల్లె గ్రామాల మీదుగా రాజంపేట చేరింది. ఈ గ్రామాల్లో ఇళ్ళ స్థలాల సమస్య, కరెంటు సమస్య తీవ్రంగా వుంది.

పెట్టి చాకిరీ

ఆ తర్వాత శీతారాంపురం మీదుగా ఆల్లాడుపల్లె చేరుకున్నారు. అక్కడ దాదాపు గంటన్నర పాటు జరిగిన సభలో తొమ్మిదేళ్ళక్రితం తుమ్మలూరు మల్లిరెడ్డి అనే బూస్వామివద్ద రు. 400 అప్పు తీసుకున్నాడు అందుకుగాను తమ కుటుంబాలు పెద్దమీదయ్య బదిలు, జీతంలేకుండా పని చేశాయని. అంతేకాక తొమ్మిదేళ్లు తాను ఉచితంగా పేద, కమువు ఎత్తినా ఆ అప్పు తీరలేదని ఆమె తన గోడు వివరించింది.

తర్వాత దళం శ్రీరాములపేట, పెద్దగుడుపలూరు, చిన్నగుడుపలూరు, లక్ష్మీపేట రేకవరం, విశ్వనాథపురం గ్రామాల్లో ప్రచారంచేసి సోమవారం చేరింది. ఈ గ్రామంలో హరిజనులకు యిళ్ళ స్థలములు యిచ్చి మూడేళ్ళయినా, పట్టాలయితే కొంతలు చేసినా, యింతవరకు పట్టాలు యివ్వలేదు. బంజర్లకు సర్వే నంబర్లు యివ్వకుండా యిబ్బందిపెడుతున్నారు.

ఆ తర్వాత సిద్దారెడ్డిపల్లెమీదుగా చీపాడు వెళ్ళారు. ఆ గ్రామంలో ఇళ్ళ స్థలములు మంజూరైనా బూస్వాము హైకోర్టుద్వారా స్టే తెచ్చాడు.

'ఇదెక్కడి న్యాయం బాబు'

పైగా గోడి చెంచుగళ్ళ పులయ్య అనే హరిజనుడు పదేళ్ళ క్రితం దివికోట నీలారెడ్డి దగ్గర రు. 1200 అప్పుతీసుకొని అందుకుగాను 15 మూటల బెల్లం, 42 మూటల వడ్లు 2 మూటలు యారియ, రు. 150 నగదు యిచ్చినా అప్పు తీరనందున దొర్జన్యంగా రు. 3 వేలు పలువచేసి మిద్దెను రిక్షడు చేజుండుకొని, అక్కడికి దాదాపు తక్కువ కూలికి పనిచేయించుకుంటున్నాడు "ఇదెక్కడి న్యాయంబాబూ" అని ఆ హరిజనుడు వాపోయారు దళానికి చెప్పుకున్నాడు.

అక్కడినుండి దళంనీరెడ్డిపల్లె మీదుగా బక్కాయపల్లె, అన్నవరం, మదూరు, కాపల్లె, చెంచుపల్లె గ్రామాలు పర్యటించింది.

జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ జె. వెంకట్రామిరెడ్డి, యువజనసమాఖ్య కార్యదర్శి శ్రీ వి. వీరారెడ్డి, తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పై. పకీరారెడ్డి నాయకత్వాన పాదయాత్ర జరిపిన యీదళం అనేక గ్రామాల్లో, ప్రత్యేకించి హరిజనవాడల్లో సమావేశాలు, సభలు బహిరంగ సభలు నిర్వహించింది.

తక్కువ కొలతలు, తక్కువ కూలీ

ఈ తాలూకాలో పర్యటించిన 3 గ్రామాల్లో అక్కడ కనీస వేతనాల చట్టం అమలులో లేకపోగా తప్పుడు కొలతలతో వ్యవసాయ కార్మికులకు తక్కువ కూలి ఇస్తున్నట్లు వెల్లడయింది.

జమ్మలమడుగు తాలూకాలో

జమ్మలమడుగుతాలూకాకమ్యూనిస్టుపార్టీ పాదయాత్రదళం తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎన్. కొండయ్య, శ్రీ వి. మద్దులేటిరెడ్డి నాయకత్వాన ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు 11 గ్రామాల్లో పర్యటించారు.

పెద్దదనువుల, ఉప్పలపాడు, మోరగుడి, దొమ్మర నంద్యాల కేపరాల, జమ్మలమడుగు కమ్మెలూరు, గొడిగనూరు, పెద్దంపూడు, ముగటంచింపల్లె, దేవగుడి గ్రామాల్లో ప్రచారం పేర రైతాంగం, చేనేత పారిశ్రామిక కార్మికులు, హరిజన, క్రిస్టియన్ ప్రజలు నివసించే పాంతాలు సందర్శించారు. అప్పటికప్పుడు కొన్ని గ్రామాల్లో ఇళ్ళ స్థలాలకొరకు, కరెంటు కోసం అర్జీలు కూడా యిచ్చారు. వ్యాపకులు దళాలు అందుకాటులో లేనందు నిరాశ వ్యక్తం చేశారు.

బద్వేలు తాలూకాలో

కడపజిల్లా బద్వేలు తాలూకాలో సమీపం గ్రామం నుండి ఈ నెల 6న పాదయాత్ర ప్రారంభించిన రెండవదళం తాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ పూడి తిరుపతిరెడ్డి నాయకత్వాన అప్పుపల్లి వెళ్ళగానే అత్యధిక ఉత్సాహ పూరితంగా అక్కడి ఉత్సవం జరిగింది. హరిజన వాడలో సమావేశం ఏర్పాటు చేశారు.

ఆ తర్వాత యర్రంపల్లి, రోమిరెడ్డిపల్లె, పుట్టిరెడ్డిపల్లె నరసన్నపల్లె, కందిమల్లాయి పల్లె, దేవరాపురం, ఓబులాపల్లె, జంగరాజుపల్లె, కొత్తపల్లె, గొల్లపల్లె, రేకలకుంట్ల గ్రామాలు పర్యటించారు. కొన్ని గ్రామాల్లో గ్రామ మీటింగులు జరిపారు.

ఈ మూడు రోజుల్లో మొత్తం 30 మైళ్ళు ప్రయాణంచేసి 14 గ్రామాలు ఈ జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ మందిపిప మన్నారు. ప్రస్తుతం తునికి ఆకు కోత పర్యటించింది

ఈ గ్రామాల్లో మందిపిటి సమస్య కరెంటు సమస్య తీవ్రంగా వుంది దాదాపు అన్ని గ్రామాల్లోను హరిజనులకు చౌకడిపోల్లో పంచదార యివ్వడంలేదని, అడిగి అవహేళన చేయించుకోవలసి వస్తున్నదని హరిజనులు బాగా చెప్పారు.

విశాఖ తాలూకా కణితి ఫిర్కాలో

విశాఖ తాలూకా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన కణితి ఫిర్కాలో మే 2 వ తేదీన పాదయాత్రలు ప్రారంభమయ్యాయి. కాసన పట్టులు శ్రీ పోతన సన్యాసిరావు, తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఎం. అంజయ్యలు, తాలూకా సమితి సభ్యులు శ్రీయుతులు శ్రీ సి. హెచ్. అప్పలనాయుడు శ్రీ ఏ. లక్ష్మణరావుల నాయకత్వాన ఒక దళం పెద్దగంట్యాడనుండి బయలుదేరి గొడువాని పాలెం, యారపాలెం వంకన్న పాలెంలో సమావేశం జరిపింది. దళానికి పెద్ద గంట్యాడ సర్పంచ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీ తిప్పల అప్పారావు ప్రచార స్వాగతం చెప్పి కార్యక్రమంలో పాల్గొన్నారు. దిబ్బపాలెంనుండి కమ్యూనిస్టు కార్యకర్తలు నల్లా మైళ్ళ సడిచివచ్చి పెదగంట్యాడ నుండి దళ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వెంకన్నపాలెం వద్ద జరిగిన బహిరంగ సభలో శ్రీ సన్యాసిరావు శ్రీ అంజనేయులు, శ్రీ అప్పలనాయుడు ప్రసంగించారు.

ఆదేరోజు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ వి. ఏ. రామారావు, వి. రామిరెడ్డి నాయకత్వాన మరో దళం బయలుదేరి కంచరపాలెం మర్రిపాలెం ప్రాంతాలలో ప్రచారం చేసింది.

తిరిగి నల్లగ వేదిన శ్రీ పోతన సన్యాసిరావు, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ పోల్లా అప్పలరాజు, సమితి సభ్యులు శ్రీ అప్పలనాయుడు, లక్ష్మణరావుల నాయకత్వాన 40 మందితో కూడిన పాదయాత్రా దళం దిబ్బపాలెం నుండి బయలుదేరి, పల్లెపాలెం, గిడిగవరం, పెద్దపేడ్లలో ప్రచారంచేసి దిబ్బపాలెంలో సాయంత్రం జరిగిన సభలో శ్రీ పోతన సన్యాసిరావు ప్రభృతులు ప్రసంగించారు.

ఆదేరోజు తూర్పుకం తిరిగిన అన్నిగ్రామాలు పట్టణ పారిశ్రామికులు నివసించే గ్రామాలు

రేణుకుర, నూలు నైలాన్ మొదలైన కాటేరి ప్రభుత్వం పొకధోరలకు ఇప్పించాలని, మత్స్య పారిశ్రామికులు విజ్ఞప్తి చేశారు.

మే 9 వ తేదీన పట్టణంలో ఒకదళం జారి పేట రెల్లువీధి, "బ్యారీతోట" జరిపిన పేద ప్రజల పాదయాత్ర జరిపింది. ఈ కార్యక్రమంలో శ్రీ పోతన సన్యాసిరావు తాలూకా సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ వి. వి. రామారావు, శ్రీ పాలాబత్తుల రాజు, యువజన నాయకులు శ్రీనాథజీ, శ్రీనివాసు ప్రభృతులు పాల్గొన్నారు.

రామన్నపేట తాలూకాలో

నల్గొండజిల్లా రామన్నపేట తాలూకాలో యీ నెల 4 వ శ్రీ జి. యాదగిరిరెడ్డి నాయకత్వాన సుద్దల గ్రామంనుండి పాదయాత్ర ప్రారంభించిన మూడవ దళం పారిపల్లి, బ్రాహ్మణపల్లి, మిడిసిడిగె, నీలారాంపురం, పెమ్మతాండ, అన. తారం, రేపాల, అర్వాపల్లి, తుందపల్లి, పల్లెపాడు, ఉప్పలపాడు గ్రామాలలో పర్యటించింది.

గ్రామ గ్రామాన దళానికి ఎంతో ఉత్సాహంతో స్వాగతం చెప్పిన వ్యవసాయ కార్మికులు తమకు కనీస వేతనాలు యివ్వటానికి చిరాకుపడుతుండటమేగాక బాకీలుకట్టికట్టడం దని భూస్వాములు బెదిరిస్తున్నారని చిన్న పించాడు నందించిన పందుకు గిట్టుబాటుధర లేనందున చేసిన కష్టానికి ప్రతిఫలం లేనప్పుడు ఏముందని వ్యవసాయం చేయాలండీ అని దీనంగా రైతాంగం ప్రశ్నించింది.

ఈ దళం 50 కిలోమీటర్లు పాదయాత్ర జరిపి, 13 గ్రామాల్లో పర్యటించి 9వ తేదీన తన కార్యక్రమం ముగించింది. గ్రామ గ్రామాన సమావేశాలు జరిపారు. 6 వ తేదీన ఉప్పలపాడులో శ్రీ కె. సర్వయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ డి. వజ్రారెడ్డి, శ్రీ బోర్న దూదిరెడ్డి, శ్రీ జి. యాదగిరిరెడ్డి ప్రసంగించారు.

అడవిగెల సమితి గ్రామాల్లో బహిరంగ సభలు

తూర్పుగోదావరిజిల్లా అడవిగెల సమితికి చెందిన తొదుసామిడి, పడుకులపాలెం, పెనుమనగరం, పై. రామవరం, పిప్పుల పాలెం భీమవరాలకలు, దుప్పులపాలెం గ్రామాల్లో యీ నెల 1 నుండి 7 తేదీ వరకు ఇప్పటి అంశాల కార్యక్రమంపై బహిరంగ సభలు జరిగాయి.

సభల్లో శ్రీ హనుమంతు సత్యనారాయణ గిరిజనులకు సందేశాన్నిచ్చిన తొమ్మిది సూత్రాలను సోదాహరణంగా వివరించారు. ఈ సభల్లో 1200 మంది గిరిజనులు పాల్గొన్నారు.

అడవిగెలలో జరిగిన బహిరంగ సభకు 18 గ్రామంనుండి 2 వేల మంది గిరిజనులు సుమారు 10 మైళ్ళు కొనసాగిన వచ్చారు.

వచ్చి వాళ్ళారాదులు యీ గిరిజనులను రాకుండా చేసేందుకు నిషేధాజ్ఞలు జేశారు.

బూర్గంపహాడ్ తాలూకాలో

బూర్గంపహాడ్ తాలూకాలో చివరి పూరిగా పాదయాత్రలు ముసలిమడుగు గ్రామంనుండి ప్రారంభమయ్యాయి జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ మందిపిప మన్నారు. ప్రస్తుతం తునికి ఆకు కోత ప్రారంభమయినప్పటికి యింతవరకు ఆయన వాగ్దానం అమలు జరగలేదు

ప్రదాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంద్వారా పేదవర్గాలకు అభివృద్ధి పర్చవలసిన యీ తరుణంలో నైనా ఈ రెటు పెంచవలసిందిగా మనం ఆందోళన చేయవలసివుంది. అందుకోసం జిల్లాలో తునికాకు ప్రాంతంలోవున్న కార్మికులంతా వ్యాయమయిన రేటుకోసం పట్టుగా ఆందోళన జరపవలసిందిగా కోరుతూ యీ ఆందోళనను జిల్లాలోవున్న ప్రజాస్వామ్యవాదులు బలపర్చవలసిందిగా ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

బూర్గంపహాడ్‌లో సమావేశం

బూర్గంపహాడ్ తాలూకా మోరంపల్లి బంజర్ గ్రామంలో తునికి ఆకు కార్మికుల సమావేశం గ్రామ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశానికి శ్రీ గరిదేశి మల్లయ్య అధ్యక్షతవహించారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ మందిరపు మరుపు సమావేశంలో పాల్గొనటమే పరిష్కారాలు సమర్పించారు. తునికి ఆకుల కట్టకు 12 పైసలు న్యాయమైనవి రేట్లకు సమైక్యంగా ఆందోళన చెయ్యవలసిందిగా అయన కార్మికులను విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు రు. 100 పట్టకొందని అయన అన్నారు.

రేపల్లె తాలూకా మృతవీరుల స్మారక సభ

రేపల్లె, మే 12

గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకాప్రజా పీరుల 23 వ స్మారక సభ ఈనెల 6 వ యామకపల్లి అమర్‌నగర్‌లో జరిగింది. సభకు శ్రీ గుత్తికొండ కుప్పారావు అధ్యక్షత వహించారు. పారు బంగ్లా. మే 1 వ తేదీనుండి జరిగిన యుద్ధ బందుములు, బ్యాటిసెందన్, సైకిలు బందుములలో గెలుపొందిన వారికి శ్రీ అల్లపర్తి అదిశేషయ్య బహుమతులు పంచిపెట్టారు. సభను శ్రీ మేకా సత్యనారాయణ ప్రారంభించారు

మృతవీరుల స్థూపంవద్ద తాలూకా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ కాడుమూరి భూషణం ఎర్రజెండా ఎగురవేశారు. తాలూకా కమ్యూనిస్టునాయకులు శ్రీ కొక్కిలేటి శ్రీధరరావు, పట్టణ పార్టీ నాయకులు శ్రీ మువ్వా సాంబయ్యలు నూపందించి పూలమాలలు వేశారు. శ్రీ తిరిదర సాంబశివరావు, శ్రీ ఏ. నాగేశ్వరరావు, శ్రీ మేకా వాసుకోటేశ్వరరావు, శ్రీమతి గుమ్మడి రాజేశ్వరి, శ్రీ మేకా సత్యనారాయణలు మాట్లాడారు. తర్వాత తెనాలి అమరజీవి దళం వారిచే బుర్రకథ చెప్పబడింది.

శ్రీ వై. వి. రావు సన్మాన సభ

రేపల్లె డిపో ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ వై. వి. రావుకు రేపల్లెలో పెద్దఎత్తున సన్మానసభ జరిగింది.

సభకు ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీ జానకిరామ్ అధ్యక్షత వహించారు. డిపో కార్యదర్శి శ్రీ యస్. వెంకటేశ్వర్లు సభ పుష్పగుచ్ఛాన్ని విడిస్తూ నాయకులను వేదిక మీదకు ఆహ్వానించారు.

సభలో వై. వి. రావుకు నూతన వస్త్రములు బహూకరించడం జరిగింది. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మేకా రామకోటేశ్వరరావు, శ్రీ వై. వి. రావు జీవితవిశేషాలు ఆయన కార్మికవర్గానికి చేసిన సేవలు గుర్తుచేస్తూ మాట్లాడారు. తర్వాత శ్రీ వై. వి. రావు తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం లాన్‌జాన్ వందన సమర్పణతో సభముగిసింది.

అగ్నేయ రైల్వే అస్పత్రి వార్షికోత్సవం

కాకినాడ, మే 12

గార్డెన్‌రీచ్ వద్దగల అగ్నేయ రైల్వే ఆస్పత్రి 23వ వార్షికోత్సవాల సందర్భంగా ఎ.పిరి 24, 25 తేదీలలో వివిధ కార్యక్రమాలు జరిగాయి

24వ తేదీన సమస్యను అగ్నేయ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ మేనేజరు ప్రారంభించారు.

రోగనిర్ధారణ, చికిత్స, పరిశోధన రంగాలలో ఆస్పత్రి చేస్తున్న కృషి వివరించారు.

25 వ తేదీ సమస్యలో పలువురు వివిధ అంశాలపై వక్తృత్వం నిర్వహించారు. వారిలో అగ్నేయ రైల్వే చీఫ్ మెడికల్ ఆఫీసరు శ్రీ యస్. యార్. మరిపోలా వున్నారు.

ఇండియా పాండేషన్ అధ్యక్షులు, విజ్ఞాన సహాయక సాధ్య సంఘం సభ్యులు శ్రీ ఎం. ఎ. నాయుడు కూడా పదస్సుకు హాజరయ్యారు. రోగులపట్ల ఎంతో ఓర్పుతో మెలగాలని, ఆస్పత్రి సిబ్బంది ఈ సమస్యను తమ లక్ష్యంగా వుంచుకోవాలని ఆయన కోరారు.

100 తునికి ఆకుల కట్టకు 12 పైసల సాధనకై పోరాటం

ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు సమితి వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

ఖమ్మం, మే 13

నూరు ఆకుల కట్టకు 12 పైసలు రేటు పెంపుకోసం బహిరంగ జరపాలని తునికాకు కార్మికులకు ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సంయుక్తంగా ఒకప్రకటనలో పిలుపిచ్చాయి.

తునికి ఆకు పరిశ్రమను 1971 సంవత్సరంలో ప్రభుత్వం జాతీయం చేసిన తరువాత నూరు ఆకులగల కట్టకు ప్రారంభంలోనే 4. 5. 6 పైసలుగా రేటు నిర్ణయించింది. అనాటినుంచి కార్మికులు ఆందోళన సాగిస్తున్నా ప్రభుత్వం పెడచెవిని పెట్టింది. అంతకు పూర్వం మనం సాధించుకున్న 9 పైసల రేటును తగ్గించడంవల్ల గత సంవత్సరం కూడా మన పోరాటంద్వారా కాంట్రాక్టర్లు దిగివచ్చి 8 పైసల రేటు యిచ్చారు.

ఈ సంవత్సరమయినా రేటు పెంచమని మార్చి 31 వతేదీనాడు మన ప్రజాసంఘం తరపున కాసనమండలిసభ్యులు శ్రీ కొండ్రు ముత్యంరావు కాసనసభ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ మహ్మద్ రజబ్‌అలీ జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ తిరి మూసలయ్యలు రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీంఅలీఅన్సారీని కలసి మెమోరాండం సమర్పించారు. రేటు పెంపు దీనిని గురించి సానుభూతితో పరిశీలిస్తామన్నారు. ప్రస్తుతం తునికి ఆకు కోసం కనీస వేతనం నిర్ణయించినదగ్గరనుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 9 పైసల రేటును 7 పైసలకు తగ్గించడం పరిష్కారమని ఆయన అన్నారు.

భూసంస్కరణల అమలుకు ప్రజా కమిటీలు: శ్రీకాకుళంజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం తీర్మానం

శ్రీకాకుళం, మే 13

భూ సంస్కరణల అమలుకు అన్ని స్థాయిలలో ప్రజా కమిటీలను ఏర్పాటు చేయాలని శ్రీకాకుళంజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

సమావేశం ఈ నెల 8 న జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యాలయంలో విడిక్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. వివిధ తాలూకాల నుంచి 30 మంది కార్యకర్తలు హాజరయ్యారు.

20 అంశాల కార్యక్రమం అమలు చేయించుకోవటకు వ్యవసాయ కార్మికులు తమ సంఘాన్ని పటిష్టంగా నిర్మించుకొని ముందుకు పోతామని జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. గంగాధర ప్రసాద్, సహాయకార్యదర్శి శ్రీ పైల కృష్ణమూర్తి వివరించారు.

ఈ సమస్య నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమం సందర్భంగా గడించిన అనుభవాలు ప్రతిపాదికగా 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు విషయములో కొన్ని సూచనలు చేస్తూ జిల్లా కలెక్టరుకు మెమొరాండం యివ్వాలని తీర్మానించారు.

అనంతరం శ్రీ విడిక్ లక్ష్మీనారాయణ అధ్యక్షులుగా శ్రీ పాడి రామదేవరెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ రామమూర్తి ప్రధాన కార్యదర్శిగా శ్రీ పైలకృష్ణమూర్తి సహాయ కార్యదర్శులుగా రంగి సర్వేశ్వరరావు మూసనాయణమూర్తి మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగా నూతన కార్యవర్గాన్ని 10 మందిని రాష్ట్రమహాసభకు ప్రతినిధులుగా యీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

తీర్మానాలు

భూసంస్కరణల చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు జరుపుటకు రాజకీయాన్యతగల ప్రజాసంఘాల ప్రతినిధులతో తాలూకా జిల్లా స్థాయిలో ప్రజా కమిటీలు ఏర్పాటు చేయాలని ఇండ్లస్థలాల సంపాదికి సత్వర చర్యలు తీసుకోవాలని తీర్మానించింది. భూస్వాముల ఆక్రమణలోవున్న అంగర్లను ప్రభుత్వం తీసుకొని స్థానిక వ్యవసాయ కార్మికులకు యివ్వాలని, అంగడు సమస్యలు వెంటనే పరిష్కరించాలని తీర్మానించాడు.

(వి. వి.)

దేవాదాయ మంత్రి పాదయాత్ర

బూర్గంపహాడ్, మే 12

రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు బూర్గంపహాడ్ తాలూకాలోని అంగడాడు గూడెం నుండి పంగూడు వరకు ఈనెల 10 వ తేదీన పాదయాత్ర జరిపారు.

పాదయాత్ర అనంతరం పంగూడులో జరిగిన బహిరంగసభలో మంత్రి మాట్లాడుతూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలును తాము పరిశీలించడం, గ్రామీణ ప్రజల అవసరాలను తెలుసుకోవడం పాదయాత్ర లక్ష్యమని అన్నారు. సభకు శ్రీ టి. వెంకటప్పయ్య ఎం. ఎల్. సి అధ్యక్షత వహించారు.

మత్స్యకారులకు సిండికేట్ బ్యాంకు రుణ

కార్మిక విధానంపై సలహాలకు జాతీయ కేంద్రం : శ్రీ రఘునాథరెడ్డి సూచన

న్యూఢిల్లి, మే 12

కార్మికులకు సంబంధించిన జాతీయ విధానంపై సలహాలిచ్చేందుకు అఖిలభారత స్థాయిలో ఒక కేంద్రం వుండాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నొక్కి చెప్పారు.

లోక్ కార్మికులు, 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అనే అంశంపై గత వారం రోజులుగా జరుగుతున్న సదస్సులో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

పరిశ్రమలో నెలకొనే ప్రతి సమస్యకీ మొత్తం ఉత్పత్తి క్రమంలో ఒకటవ పక్షం కార్మికులుగాని లేదా యాజమాన్యంగాని వక్రీకరించకూడదని సమాధానాలే అని ఆయన అన్నారు.

సమస్యలను పరిష్కరించే సమయం సామాజిక, మానవీయ దృక్పథంతో వ్యవహరించవలసిందిగా యాజమాన్యానికి కోరుతూ, ఇటువంటి వైఖరి మాత్రమే పరిశ్రమల అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు.

అత్యవసర పరిస్థితికి, 20 అంశాల ఆర్థిక కార్యక్రమానికి ఈ సదస్సు పూర్తి తోడ్పడుతుందని ప్రకటించింది. పరిశ్రమను, వికాసం మెరుగే వని ఉత్పత్తిని తగిలాలను కొనసాగించాలని సదస్సు తీర్మానించింది.

50 సంవత్సరాల క్రితం రూపొందించిన జాతీయ ప్రణాళిక యూనియన్ తర్వాతనే మౌలిక వ్యవస్థాగత మార్పులను తీసుకురావలసిందిగా సదస్సు కోరింది.

ఎలక్ట్రానిక్స్ వస్తువుల ఎగుమతి పెరిగే అవకాశం

న్యూఢిల్లి, మే 13

వచ్చే రెండు సంవత్సరాలలో ఎలక్ట్రానిక్స్ వస్తువుల ఎగుమతులు "బాగా పెరిగే" అవకాశమున్నట్లు భావించబడుతోంది.

ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 1976-77 లో రు. 12 కోట్లకు, 1977-78లో, అంతకు ముందున్న (1976-77లో) రు. 16 కోట్లస్థాయి నుండి రు. 22 కోట్లకు పెరగగల అవకాశం వుందనుకుంటోన్న విషయాన్ని ఎలక్ట్రానిక్స్, అంతరిక్షం, అణుశక్తిపై శాఖలకు అనుబంధించబడిన పార్లమెంటు సంప్రదింపు సంఘానికి మిన్న తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ప్రధాని శ్రీమతి గాంధీ అధ్యక్షత వహించారు.

1976-78 లో ఎగుమతులు అంతకు ముందున్న సంవత్సరం కన్నా 60 శాతం అధికంగా వున్నాయి.

ఎలక్ట్రానిక్స్ సంబంధించి రాష్ట్రప్రాంత ప్రభుత్వరంగ కార్యాచరణను నిశితంగా ఎలక్ట్రానిక్స్‌కాల నిర్వహించిన పత్రిక ఆ కమిటీకి తెలియజేయడం జరిగింది.

రత్నాలు, ఆభరణాల ఎగుమతి పెరుగుదల

1975-76 సంవత్సరం మొదటి 11 నెలలో రు. 98,11,10,000 విలువగల రత్నాలు, ఆభరణాలను భారత్ ఎగుమతి చేసి రికార్డును సృష్టించిందని, అంతకుముందు సంవత్సరంలోదీనితో 91,18,00,100 మాత్రమేనని ఒకఅధికార ప్రకటన తెలిపింది.

1975 ఎప్రిల్ నుండి 1976 మార్చివరకు వజ్రాల ఎగుమతుల విలువ మొత్తం 77,47,20000కాగా 1974-75 సంవత్సరం అదే కాలంలో అయితే రు. 72కోట్ల 18 లక్షలు వుంది.

ఆభరణాల ఎగుమతులు రు. 2 కోట్ల 43 లక్షలనుండి రు 2 కోట్ల 47 లక్షల 60 వేలకు పెరిగాయి. ముత్యాల ఎగుమతులు రు. 1 కోటి 15 లక్షలకు పెరిగాయి.

రత్నాలు, ఆభరణాలను ప్రధానంగా అమెరికాకు ఎగుమతి చేయడం జరిగింది

1975-76 పూర్తి సంవత్సరంలో రత్నాలు, ఆభరణాల ఎగుమతుల విలువ రు 105 కోట్లు వుండగలదని భావించ బడుతోంది.

రొడీషియా గెరిల్లా పోరాటంలో 34 మంది మృతి

సాలిస్బరీ, మే 13

జేమ్ తూర్పు సరిహద్దులో గత 6 రోజులుగా జరిగిన గెరిల్లా పోరాటంలో 34 మంది మరణించారని, 27 మంది గాయపడ్డారని రొడీషియా అధికారులు తెలిపారు.

అనేకమంది ఆఫ్రికన్ 11 మంది గెరిల్లాలు, రొడీషియా భద్రతాదళాలకు చెందిన ఇద్దరు మరణించినట్లు పుట్టినట్లు ఒక అధికార ప్రకటనలో తెలియజేయబడింది.

రాత్రి వేళలో నిర్వహించిన కర్ఫ్యూను అమలుచేస్తున్న 6 మంది ఆఫ్రికా శాసనయులు కూడా మరణించినవారిలో వున్నారు.

మొజాంబిక్‌తో 1800 కిలో మీటర్ల పొడవున్న సరిహద్దులకు ప్రాంతీయ సైన్యం కలిసిపంచబడినతరువాత సరిహద్దు ప్రాంతాలలో గెరిల్లా దాడులు అధికమయ్యాయని ఆ ప్రకటన తెలిపింది.

సరిహద్దులలో అనేక ప్రేలుడులు కూడా సంభవించాయి. ఇందువల్ల 12 మంది మరణించారని తెలుస్తున్నది.

సోవియట్-అమెరికా ఒప్పందం

మాస్కో, మే 13

అంతరిక్ష అణు ప్రయోగ ప్రమాణాన్ని పరిమితం చేస్తూ అమెరికా, సోవియట్ మధ్య ఒక ఒప్పందాన్ని శనివారమే కుదిరాయి. దీనిపై సమర్పించవలసిన సంతకాలు ఆదివారం జరగబోవని క్రెమ్లిన్ విలేకరులకు అధికారికంగా తెలిపారు.

అయితే విలేకరులను నిరాశ చేయుందుకులాగా ఉన్నదానికి అని ప్రత్యేకించి సోవియట్ అధికారి తెల్పలేదు. అయితే ఒప్పందంపై సంతకాలు జరగాల్సి ఉందని సోవియట్ తరఫున ప్రెజిడెంట్ స్వయంగా వస్తారని అనేకరా ఆశిస్తున్నట్లు తెలియజేసిన ప్రెసిడెంట్ సంస్థ ఎ. పి. పి. తరపున.

అమెరికా అంతర్గత రాజకీయాల కారణంగా ప్రస్తుతానికి సంతకాలు ఆగిపోతున్నట్లు కనిపిస్తుందని చెప్పినవే వాషింగ్టన్ నుండి రాయిటర్ వార్తలు.

"ఇదంతా పెద్ద తప్పుడుపోయింది. అపార్థం జరిగింది" అని ఒక అమెరికా అధికారి వాషింగ్టన్‌లో అన్నారు.

"మాస్కోలో దాన్ని నిన్న ఖరారుచేశారు కాని సంతకాలు చేయకపోవడానికి అధ్యక్షుడు ఫోర్డు కార్యక్రమాలకు అనుగుణంగా నిర్ణయించాలి. (పెంచి అధ్యక్షుడు కాబోతోన్నారు. డి. ఎస్టాగ్ ఎన్నికలకు సన్నాహాలు, (ప్రస్తుత సంగతులకారం) మిరిగన్ ప్రైమరీ ఎన్నికల్లో ఆయన పాల్గొనడానికి ఉంటారు" అని చెప్పారు.

1 లక్ష 80 వేల టన్నుల ఎ. ఎస్. టి. గరిష్ట శక్తిని అంతరిక్ష అణు ప్రయోగాల పరిమితిగా నిర్ణయించాలని రెండు దేశాలు అంగీకరించినట్లు అమెరికా రాయబారి స్టోవర్ ఎప్రిల్ 9 న ప్రకటించారు.

పాలస్తీనియుల నిరసనకు ఖండన

ఇస్రాయిల్, మే 12

పాలస్తీనియులు, ఆక్రమిత ప్రదేశాలలో అనుభవిస్తున్న పీడనను, దీనావస్థను ఆక్రమిత ప్రాంతాలు సులేమాన్ డిమిరేల్ నేడిక్కడ 7 న ఇస్రాయిల్ విదేశాంగ మంత్రుల మహాసభను ప్రారంభిస్తూ ఖండించారు.

మహాసభలో 40 మంది సభ్యులు, పాలస్తీనా విముక్తిసంస్థ నుండి వచ్చిన నిరీక్షకులు లేక ప్రతినిధులు పాల్గొన్నారు

పాక్ రక్షణపై శ్వేత పత్రం

న్యూఢిల్లి, మే 13

పాకిస్తాన్ రక్షణ శక్తులపై ప్రభుత్వం ఒక శ్వేతపత్రం త్వరలో విడుదల చేయనున్నదని పాక్ రేడియో వెల్లడి తెలిపింది.

రక్షణ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి రక్షణ ఉత్పత్తి మంత్రిత్వశాఖను ఏర్పరచినట్లు ఆ పత్రం పేర్కొంది. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.



ఇరాన్ ప్రధాని శ్రీ అమూజ్ అబ్బాస్ హోవేదా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు జరిపారు.

హైదరాబాదులో 3 హెరాయిన్ కేసులు జరిమానా

హైదరాబాద్, మే 13

ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ మొహమ్మద్ ఖాన్‌లోడి నగరంలో 3 హెరాయిన్ కేసులపై పెద్ద మొత్తంలో జరిమానాలను విధించారు.

ఖమీర్‌వాగ్‌లోని మహారాజాగంజ్, చెప్పా రెండు కేసులు సంబంధించి నగర పోలీసు కమిషనర్ అనుమతి లేకుండా కాపరేసు నడిపినందుకు గాను రు. 2 42 లు జరిమానాను విధించడం జరిగింది.

మరొక కేసులో ఎస్టాగ్ ఎల్ బ్రహ్మ అన్నాలాల్, (పట్టి సంగారెడ్డి) మిరిగన్ ప్రైమరీ ఎన్నికల్లో ఆయన పాల్గొనడానికి ఉంటారు" అని చెప్పారు.

1 లక్ష 80 వేల టన్నుల ఎ. ఎస్. టి. గరిష్ట శక్తిని అంతరిక్ష అణు ప్రయోగాల పరిమితిగా నిర్ణయించాలని రెండు దేశాలు అంగీకరించినట్లు అమెరికా రాయబారి స్టోవర్ ఎప్రిల్ 9 న ప్రకటించారు

అమెరికా ఆయుధ సాయంవల్ల మామూలు సంబంధాలకు దెబ్బ

— కేంద్ర మంత్రి శ్రీ పట్నాయక్ విమర్శ

కలకత్తా మే 13

పాకిస్తాన్ లేదా బంగ్లాదేశ్‌లకు ఆయుధాలను సరఫరా చేయడమంటే అసలు ఉద్దేశం మామూలు సంబంధాల ఏర్పాటుకు, సుదీర్ఘ శాంతి నెలకొనడానికి కాకపోవడమే కాక ఆయుధాన్ని వృద్ధిపరిచే ప్రయత్నం కలిగించడమేనని రక్షణ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జె. బి. పట్నాయక్ నొక్కి చెప్పారు.

మధ్యప్రదేశ్ విభజన కలకత్తా విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా చేస్తున్నందుకుగాను అమెరికాకు అరబదేశం తన నిరసనను తెలిపింది. బంగ్లాదేశ్‌కు అమెరికా ఆయుధ సరఫరాకు సంబంధించిన సమాచారం ప్రభుత్వంవద్ద లేదు అని ఆయన అన్నారు.

ఉపఖండంలో మామూలు సంబంధాల నిర్వాణకు దారితీసిన చేరాలు కొన్ని పున్నాయని, ఈ దేశాలు మామూలు సంబంధాల ఏర్పాటు ప్రయోజనానికి వ్యతిరేకంగా పని చేస్తున్నాయని ఆయన విమర్శించారు.

జూనేలో యు.పి.లో ఇమామ్స్ మహాసభ

న్యూఢిల్లి, మే 13

20 అంశాల ఆర్థిక కార్యక్రమానికి కోర్కెలూ పశ్చిమ జూన్‌లో ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో అఖిలభారత ఇమామ్స్ మహాసభ జరుగుతుంది.

ఈ సందర్భంగా దేశమంతటినుండి ప్రముఖ ఇమాంలు యీ మహాసభలో పాల్గొనగలరని అధ్యక్షులు కార్యదర్శి శ్రీ మౌలానా మొహమ్మదీ ఖాన్ తెలియజేశారు.

ఖచ్చితమైన తేదీ తరువాత ప్రకటించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఈ మహాసభకు న్యూఢిల్లి జామా మసీదు ఇమాం హాజీ మొహమ్మదీ ఇమామ్ అధ్యక్షత వహిస్తారు.

"నెహ్రూ వారసత్వం" ఆవిష్కరణ

న్యూఢిల్లి, మే 13

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. కె. బరువా నిన్న ఇక్కడి "నెహ్రూ వారసత్వం" అనే గ్రంథాన్ని ఆవిష్కరించారు.

శ్రీ సర్వేపల్లి గోపాల్ సంపాదకత్వం వహించిన ఈ గ్రంథంలో వ్యాసాలు, వియుక్త అల్లి మార్టిన్ బ్రాఫర్‌కింగ్, అర్నాల్డ్ టాయన్బీ ప్రభృతుల వ్యాసాలున్నాయి.

సభలు-సమావేశాలు

ఒంగోలు జిల్లాలో కమ్యూనిస్టు సమితి, కార్యదర్శులు విస్తృత సమావేశం ఈ నెల 16 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల ఒంగోలు మల్లయ్యపాలెం గల భవనంలో జరుగుతుంది.

బూర్గంపహాడ్, తొండిపాకలలో అగ్నిప్రమాదాలు

బూర్గంపహాడ్, మే 13

ఇప్పుడుకల్లా బూర్గంపహాడ్‌లో ఈనెల 11 వ తేదీ మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక పూరిల్లు పూర్తిగా దగ్ధమయింది.

గ్రామస్థులు పుంజలు యిసర యార్నాలు వ్యాపించకుండా సకాలంలో ఆర్పివేయగలిగారు. నష్టం సుమారు 26 వేలు వుండవచ్చునని అంచనా.

తొండిపాకలో

బూర్గంపహాడ్‌కు 10 మైళ్ళదూరంలోనున్న తొండిపాక గ్రామంలో ఈనెల 10 వ తేదీ జరిగిన అగ్నిప్రమాదంలో 9 ఇళ్ళు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో 4 టన్నుల ధాన్యం, బంగారపు వస్తువులు, కాలిపోయాయి. నష్టం సుమారు 30 వేలు వుంటుందని భావిస్తున్నారు.

అగ్రహారంలో

ప్రకాశంజిల్లా ఒంగోలు తాలూకా అగ్రహారంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో 4 పెద్ద గడ్డివాములు, 3 పెంకుటిళ్ళు 16 కొబ్బరి, 3 పూరిళ్ళు 4 ఖాళీ దగ్ధమయ్యాయి.

నష్టం మొత్తం సుమారు రు. 2 లక్షలవరకు వుంటుందని అంచనా (వి.వి.)

హన్మకొండ గుమస్తాల సంఘ నూతన కార్యవర్గం

హన్మకొండ మే 11

హన్మకొండ గుమస్తాల సంఘం 11 వ వార్షిక మహాసభ గత నెల 25 న జరిగింది.

ఆంధ్ర వర్కర్ ఆఫ్ పార్టీ ఎంపీ లింగారెడ్డి అధ్యక్షులు శ్రీ వి. వాసుదేవ్ ముఖ్యఅతిథి ఉన్నారు, అని అమలు జరుగుతున్న తీరు వివరించారు.

శ్రీ ఎ. కృష్ణమూర్తి కార్యదర్శి వివరిస్తూ విశ్వాసం. శ్రీయుతులు మండి పల్లి సోమిరెడ్డి అధ్యక్షులు రాజయ్య: అధ్యక్ష అంజయ్య, పెద్ది అంజయ్య ఇతర నాయకులు.

ఆన తరం శ్రీ ఎ. కిష్టయ్య అధ్యక్షులుగా, శ్రీ యం ఆశ్మారావు ఉపాధ్యక్షులుగా శ్రీ జరిపిర్ సింగ్ ప్రధాన కార్యదర్శిగా, శ్రీ టి. ఎస్. దారి సహాయ కార్యదర్శిగా, శ్రీ ఎం. సీతారాం కోశాధికారిగా, మరో 10 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

నిన్న ఇక్కడి కనిష్ట అధికారులు ఒక తండ్రి కొడుకులవద్దనుండి 50 లక్షల విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరినీ అరెస్టు చేశారు.

పోచంపాడు తివాండే ఏరియా అభివృద్ధి బోర్డు సమావేశం

హైదరాబాద్, మే 13

పోచంపాడు కమాండ్ ఏరియా అభివృద్ధి బోర్డు ద్వితీయ సమావేశం ఈ నెల 19 న ముఖ్యమంత్రి చాంబర్‌లో జరుగుతుందని నేడిక్కడ ప్రకటించబడింది.

పదవ కవితల పోటీ

ఇచ్చాపురం, మే 8

ఇచ్చాపురం "నవ్య భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ" వారు కవితల పోటీ నిర్వహించనున్నది. ప్రథమ బహుమతి రు. 50, రెండవ బహుమతి రు. 25.

ఈ నెల 25 లోగా ఈ క్రింది చిరునామాకు ఉత్తరం రాసి వివరాలు తెలుసుకోవచ్చు. తరువాత 25 వ తేదీ - జరిగే సంస్థ వార్షికోత్సవంలో బహుమతి ప్రదానం చేయబడుతుంది. కవితల స్వీకరణకు ఆఖరు గడువు జూన్ 10 వ తేదీ. చిరునామా: శ్రీ జానకి రామయ్యపాత్రో, నవ్యభారతి సాహితీ, సాంస్కృతిక సంస్థ కార్యదర్శి మెయిన్ రోడ్, ఇచ్చాపురం.

సెంట్రికెట్ బ్యాంక్ ప్రగతి

మచిలీపట్నం, మే 12

1975 సంవత్సరంలో సెంట్రికెట్ బ్యాంక్ సర్వతోముఖమైన పురోగతిని సాధించిందని బ్యాంక్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. రామారావు ఈ నెల 7 వ తేదీన విలేకరులకు చేసిన ప్రకటనలో తెలిపారు.

ఆయన తన ప్రకటనలో ఇంకా క్రింది విధంగా తెలిపారు:

1975 లో బ్యాంకు 59 సంవత్సరాలను పూర్తిచేసుకుని 60 వ వార్షికం స్థాయిలో రెండు అవార్డులను పొందింది. పారిశ్రామిక సంబంధాల విషయంలో చూపిన ప్రదర్శించినందుకు భారత పారిశ్రామిక వాణిజ్య సంఘాల సమాఖ్యనుండి, యు వి ఎస్ పరిశ్రమలకు పాటు పడినందుకు ఇండియన్ నేషనల్ కౌన్సిల్ ఈ అవార్డులు లభించాయి. ఇవిగాక మరికొన్ని అవార్డులు లభించాయి.

బ్యాంకు వివిధ శాఖలు 1974 లో రు. 152.18 లక్షలు కాగా 1975 లో రు. 165.22 లక్షలకు పెరిగాయి.

అదే విధంగా డిపాజిట్లు రు. 426.04 కోట్లు నుండి రు. 486.61 కోట్లకు పెరిగాయి. అడ్వాన్సులు రు. 281.37 కోట్లు నుండి రు. 281.03 కోట్లకు పెరిగాయి.

1975 లో బ్యాంకు మొత్తంగా 67 బ్రాంచీలను ప్రారంభించింది. వీటితో మొత్తం బ్రాంచీల సంఖ్య 201 కి చేరింది. ఇందులో 53 బ్రాంచీలు గ్రామీణ ప్రాంతాలకు మిగిలిన పట్టణ ప్రాంతాలలో వున్నాయి.

20 అంశాల ఆర్థిక కార్యక్రమం లక్ష్యాలను సాధించటంలో బ్యాంకు గణనీయమైన పురోగతిని సాధించింది.

2.0 ఎకరాలకు తక్కువ భూమి గల 62740 మంది రైతులకు బ్యాంకు రుణాలను అందజేసింది. ఇంతేకాక అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నది. విద్యుత్ చేయబడిన 100 మంది కన్జ్యూమర్ సొసైటీలకు రు 1.6 లక్షలు సహాయం చేసింది. త్రిపురలో మరో 650 మందికి సహాయం చేయనున్నది.

బ్యాంకార్డులకు చేపడుతోన్న విషయంలో, పారిశ్రామికాభివృద్ధిని పెంచడంలో బ్యాంకు గణనీయమైన కృషి చేసింది.

దేశంలోని వివిధ ప్రాంతాలలో సిబ్బంది శిక్షణ సంస్థలను అందించి విస్తరిస్తున్నది.

ఉద్యోగులకు, యూనియన్లకు మధ్య గల సత్సంబంధాలే ఈ పురోగతికి కారణమని శ్రీ రామారావు చెప్పారు. 1975 లో తమముందున్న సామాజిక కర్తవ్యాలను నెరవేర్చగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రామచంద్రపురంలో చరిత్ర మహాసభ రెండవ సమావేశం

కార్యవర్గ తిమిటి నిర్ణయం

కావలి, మే 11

1976 డిసెంబర్‌లో రామచంద్రపురం వి. యు. యం. కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర మహాసభ రెండవ వార్షిక సమావేశాన్ని నిర్వహించాలనియోజకవర్గ కార్యదర్శి డాక్టర్ రుద్రమ్మ దేవి అధ్యక్షతన సమావేశమైన పరిషత్ కార్యవర్గ కమిటీ నిర్ణయించింది.

ఈనెల 2 వ తేదీన కావలి అమరావతి కళాశాల యం యం. హాలులో చరిత్ర మహాసభ కార్యవర్గ కమిటీ సమావేశం అధ్యక్షులు డాక్టర్ రాయప్రోలు సుబ్రహ్మణ్యం అధ్యక్షతనజరిగింది.

మహాసభతోడుగా "వ్యవసాయ సమస్యలు సంబంధించి ప్రత్యేక సదస్సు 19 వ శతాబ్దంలో ఆంధ్ర" అన్న అంశంపై ఒక సదస్సును నిర్వహించాలని తీర్మానించింది.

ఇంకా పలుకొన్ని తీర్మానాలను కూడా ఆమోదించింది.

ట్రేడ్ యూనియన్ కార్యకర్తల సమావేశాలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మే 14

"ప్రస్తుత రాజకీయ పరిస్థితి (ట్రేడ్ యూనియన్ కర్తవ్యం" అన్న అంశంపై ఎ. పి. టి. యు. సి నాయకులు ఈ క్రింది ప్రాంతాలలో జరిగే ట్రేడ్ యూనియన్ కార్యకర్తల సమావేశాలలో ప్రసంగిస్తారు.

ఈనెల 14 వ తేదీన ఎ. పి. టి. యు. సి. ఉపాధ్యక్షులు శ్రీ యం. వి. శ్రీధర్ కడప జిల్లాలో, 30 వ తేదీ సంగారెడ్డి, జూన్ 6 వ తేదీ కర్నూలులో ప్రసంగిస్తారు.

ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వి. పి. కడప జిల్లా ఈనెల 23 వ తేదీ గుంటూరు, 30 వ తేదీ ఒంగోలు, జూన్ 6 వ తేదీ రాజమండ్రిలో ప్రసంగిస్తారు.

శ్రీ బోడ్డపాటి సత్యనారాయణ ఈనెల 23 వ తేదీన విజయవాడ, 30 వ తేదీ నెల్లూరు, జూన్ 6 వ తేదీ కర్నూలులో ప్రసంగిస్తారు.

సమస్యలతో సతమతమవుతున్న తమిళనాడు హాలీవుడ్

మద్రాసు మే 13

ఒకవైపు సినిమా నిర్మాణానికి కోలీవుడ్ తమిళనాడు పరిధిని నిర్మించు ఈనాడు చిన్న పనుల్లో మిగ్గు చిన్నపని విస్తరించగా మూలగుతోంది

తమిళనాడు హాలీవుడ్‌గా పేరుమోసిన కోలంబాకంలో 10 పరిశ్రమలోపలో మూత పడుతూ మూతపడి పనిచేస్తున్నాయి. మూతపడ్డ మూతపడుతున్నాయి. లేదా మూత పడ్డాయి. ఎనిమిదున్న స్టుడియోలు షూటింగ్ పరికరాలు నాలుగు వందలకుపైగా వాడకం లేదని మద్రాస్ సినీ నిర్మాతలు అంటోన్నారు అధ్యక్షులు శ్రీ వి. నాగిరెడ్డి అన్నారు.

ఇక్కడి పరిస్థితి ఇలా ఉత్తరిస్తోంటే తమిళనాడు సినిమా నిర్మాత ఎ. వి. మెయ్యప్పన్.

తిరుపతిలో నోడాను!

కొన్ని స్టుడియోలను అద్దెకు కార్యాలయాలకు అద్దెకు కిచ్చేశారు. అమోరిమిషన్ అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి మాటల్లో చెప్పాలంటే "పరిస్థితి అధ్వాన్నమైన అద్దె వస్తుంది కార్మికుల సమస్య ఉంటుంది"

సినిమా రంగంలో అత్యధికులు తెలుగు స్టుడియోలో ఇక్కడ కేవలం రెండు మాత్రం పనిచేస్తున్నాయి, మిగిలిన స్టుడియోలు మూతపడ్డాయి.

నిర్మాతల పలుకు

పోయిన సంవత్సరం తమిళ సినిమా తగ్గడం ఇప్పుడు కోలీవుడ్‌లో కష్టాలు మొదలయ్యాయి. పరిశ్రమ మూతపడ్డం కోసం నిర్మాతలు హైకోర్టు మద్రాసు రాష్ట్రాలకు పోతున్నారు. నెట్టు. కార్మికుల కిస్తున్నారు అన్న పెరగడంతో నిర్మాతలు పెట్టుబడి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారు ఇక్కడ కంటే హైదరాబాద్ షూటింగ్ పెరిగింది.

హాలీవుడ్ కార్మిక పోటీతో సమస్యలు మరింతమైపోయాయి. ఆ కార్మికులు పోటీ వారికి కిట్టుబాటు సర్దుబాటుమీదనున్న పెంచాయి

నీతిలేని పోటీ

తమిళ చిత్రాలు బ్యాన్ సైపల్ అనడానికి "నా హా సీ లే" కారణమని ప్రముఖ నిర్మాత విమర్శ. రంగప్రవేశం చేసిన వీరు ఉత్పత్తిని పెంచేశారు. ఆర్టిస్టులు, టెక్నీషియన్లు అతి పెద్ద మొత్తాలిస్తున్నారని శ్రీనివాసన్ అన్నారు. ఒకే నిర్మాత నిర్మాణం ఏడుదశ చేసే నీతి బాహ్యమైన పోటీ కూడా ప్రస్తుత దుస్థితికి కారణమని కొందరు నిర్మాతలు అంటున్నారు.

ఇటీవల అధిక పెరగడంవల్ల తమ లాభాలు తరిగిపోతున్నాయని ప్రొడ్యూసర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఫిర్యాదు చేస్తూవుంటే, మా లాభాలేమీ పెరగలేదని ఎగ్జిబిటర్లు వాదిస్తున్నారు. గత 15 యేళ్ళుగా అదనపు అద్దె పెంచకపోగా ప్రేక్షకుల మొత్తం హాలు అలాగే ఉందని చెప్తున్నారు.

చిత్ర నిర్మాణం, విడుదలలో జాప్యం కాంట్రాక్టర్లకు ఇంకాదబ్బులు కావాలని నిర్మాతలకు డిస్ట్రిబ్యూటర్లతో సతమతమవుతూ పోతున్నారని డిస్ట్రిబ్యూటర్లు గోడవ చేస్తున్నారు. పరిశ్రమ ప్రముఖులు కోరుతున్నారు.

వస్తు తగ్గించడంవల్ల ఖర్చు పెరుగుతుందని, తమిళేతర పూర్తిగా పని యోగించాలో వద్దని వారి వాదన దీనివల్ల పరిశ్రమకు ఎక్కువ ఆదాయం వస్తుందని. సినిమా ప్రేక్షకుల సంఖ్య పెరగడం వల్ల ప్రజలకు వచ్చే నష్టం గణనీయంగా తగ్గుతుందని చెప్తున్నారు.

హైదరాబాద్ యాత్ర

సమస్యను పరిష్కరించే ఉద్యమ తీరు కనపడకపోతే తెలుగు సినీ నిర్మాతలే 30 శాతం హైదరాబాదుకు తరలిపోతారని సెట్టయ్యనుకి చెప్పారు అప్పటికే ఇప్పటికీ 60 శాతం కేరళకు తరలివెళ్ళారు.

పోయిన సంవత్సరం తమిళనాడులో 281 చిత్రాల నిర్మాణం జరిగినట్లు ఎల్. బాలకృష్ణన్. ఇందులో 70 శాతం తమిళ చిత్రాలు మిగతావన్నీ తెలుగు, మలయాళం, కన్నడ హిందీ చిత్రాలు.

నీతిలేని పోటీ

తమిళ చిత్రాలు బ్యాన్ సైపల్ అనడానికి "నా హా సీ లే" కారణమని ప్రముఖ నిర్మాత విమర్శ. రంగప్రవేశం చేసిన వీరు ఉత్పత్తిని పెంచేశారు. ఆర్టిస్టులు, టెక్నీషియన్లకు అతి పెద్ద మొత్తాలిస్తున్నారని శ్రీనివాసన్ అన్నారు. ఒకే నిర్మాత నిర్మాణం చేసే నీతి బాహ్యమైన పోటీ కూడా ప్రస్తుత దుస్థితికి కారణమని కొందరు నిర్మాతలు అంటున్నారు.

ఇటీవల అధిక పెరగడంవల్ల తమ లాభాలు తరిగిపోతున్నాయని ప్రొడ్యూసర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఫిర్యాదు చేస్తూవుంటే, మా లాభాలేమీ పెరగలేదని ఎగ్జిబిటర్లు వాదిస్తున్నారు. గత 15 యేళ్ళుగా అదనపు అద్దె పెంచకపోగా ప్రేక్షకుల మొత్తం హాలు అలాగే ఉందని చెప్తున్నారు.

చిత్ర నిర్మాణం, విడుదలలో జాప్యం కాంట్రాక్టర్లకు ఇంకాదబ్బులు కావాలని నిర్మాతలకు డిస్ట్రిబ్యూటర్లతో సతమతమవుతూ పోతున్నారని డిస్ట్రిబ్యూటర్లు గోడవ చేస్తున్నారు. పరిశ్రమ ప్రముఖులు కోరుతున్నారు.

